క్లుప్తంగా

టీటీడీ చైర్మన్‌ను కలిసిన ఆమంచి కృష్ణమోహన్



సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపిన కృష్ణమోహన్

పర్చూరు: మాజీ ఎమ్మెల్యే పర్చూరు నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ టీటీడీ చైర్మన్ వైవీసుబ్బారెడ్డిని తాడేపల్లిలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఎస్పీని కలిసిన శాప్‌నెట్ చైర్మన్



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కృష్ణచైతన్య

అద్దంకి/అద్దంకి రూరల్: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను రాష్ట్రశాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య గురువారం కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కొన్ని కేసులపై చర్చించారు. అలాగే జేసీ కే. శ్రీనివాసులును కృష్ణచైతన్య మేజిస్ట్రేట్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

డిజిటల్ లైబ్రరీ సేవలు అజరామరం



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్డీవో సరోజిని

చీరాల టౌన్: పడవల లక్ష్మణ స్వామి మోమోరిల్ డిజిటల్ లైబ్రరీ యువతకు అందిస్తున్న సేవలు అజరామరమని చీరాల ఆర్‌డీఓ పి సరోజిని పేర్కొన్నారు. గురువారం మండలం పరిధిలోని ఈపురుపాలెంలో ఉన్న బీఎల్‌ఎస్ఎం డిజిటల్ లైబ్రరీలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు సీనియర్ సిటిజెన్స్‌కి సన్మానం చేశారు. కార్యక్రమంలో విశ్రాంత శాస్త్రవేత్త ఏ మురళీ వరప్రసాద్, కట్టా రాజ్ వినయ్‌కుమార్, బ్రహ్మారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, హరిహరరావు, పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాల్లో కల్తీకి పాల్పడితే చర్యలు



ఎరువులను తనిఖీ చేస్తున్న ఏవో కాశీవిశ్వనాథ్

వేటపాలెం: ప్రభుత్వం నుంచి లైసెన్స్‌లు పొందిన ఎరువుల షాపుల్లో ఎరువులు, విత్తనాల విక్రయాల్లో కల్తీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో ఐ కాశీవిశ్వనాథ్ తెలిపారు. మండల పరిధిలోని పందిళ్లపల్లిలోని సీతారామ ట్రేడర్స్ ఎరువులు షాపును గురువారం ఏఓ తనిఖీ చేశారు. షాపులో విక్రయిస్తున్న రెండు రకాల ఎరువులను శాంపిల్స్ తీసి పరీక్ష నిమిత్తం ఉన్నత అధికారులకు పంపించారు. వీరివెంట వీహెచ్ఏ రాజేష్ ఉన్నారు.

గ్రామీణ వైద్యులకు శిక్షణ

చినగంజాం: గుర్తింపు పొందిన గ్రామీణ వైద్యులు ఎప్పటికప్పుడు వైద్యంలో వచ్చే మార్పులను నేర్చుకొని ప్రజలకు వైద్య సేవలందించాలని గుంటూరు జిల్లా డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుమయాఖాన్ అన్నారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన గ్రామీణ వైద్యులకు గుంటూరులో నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఇంకొల్లు మండలానికి చెందిన గ్రామీణ వైద్యులకు గురువారం ఆమె సర్టిఫికేట్‌లు అందించి పలు సూచనలు చేశారు. శిక్షణా కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు రావినూతల శ్రీనివాసరావు, బిరుదు నాగేశ్వరరావు, షేక్ హసన్,ఆర్ రాఘవరావులు సర్టిఫికెట్లు అందుకున్నారు.

విశ్వబ్రాహ్మణ సత్ర ఎన్నికలకు సభ్యత్వ నమోదు

అద్దంకి రూరల్: శింగరకొండ ప్రసన్నాంజనేయ అన్నదాన సత్రం నూతన కమిటీ ఎన్నికకు సంఘ సభ్యులు సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలో ఉన్న విశ్వబ్రాహ్మణులు 18 సంవత్సరాలు నిండిన వారు సభ్యత్వం పొందటానికి అర్హులుగా పేర్కొన్నారు. సభ్యత్వం పొందిన వారికి మాత్రమే ఓటు హక్కు కల్పిస్తామని తెలిపారు.

అందరినీ కలుపుకొని పనిచేయడమే లక్ష్యం



ఆమంచిని సన్మానిస్తున్న మార్టూరు నాయకులు..



ఆమంచికి పూలమాల వేస్తున్న కారంచేడు నాయకులు



ఆమంచితో మాట్లాడుతున్న యద్దనపూడి మండల వైఎస్సార్ సీపీ నాయకులు



ఆమంచికి అభినందనలు తెలుపుతున్న ఇంకొల్లు మండల కన్వీనర్ ప్రభాకరరావు, నాయకులు



పర్చూరు: మాజీ ఎమ్మెల్యే ఆమంచికి అభినందనలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఆమంచిని కలిసిన మున్నంవారిపాలెం నాయకులు

పర్చూరు/చినగంజాం/యద్దనపూడి/కారంచేడు/మార్టూరు: నియోజకవర్గంలో అందరినీ కలుపుకుని కలసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామని పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. పందిళ్లపల్లిలోని ఆయన నివాసంలో గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు మర్యాద పూర్వకంగా గురువారం కలిసి శాలువ, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. వారిలో నూతలపాడు సొసైటీ అధ్యక్షులు కుర్రి బాపిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పోలూరి శివారెడ్డి, పర్చూరు వైస్ ఎంపీపీ పాలేరు వీరయ్య, చెరుకూరు సర్పంచ్ పేరం సుబ్బారావు, ఆదిపూడి సొసైటీ అధ్యక్షుడు యర్రం లక్ష్మారెడ్డి, నూతలపాడు సర్పంచ్ చిన్నయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు భవనం రాజగోపాలరెడ్డి, వల్లభరెడ్డి రామకృష్ణారెడ్డి, దాసరి రాజశేఖర్, పంచాయతీ రాజ్ డీఈ శ్యాంప్రసాద్, యర్రాకుల కాలేషా, మహరెడ్డి రాము, చెరుకూరు ఉపసర్పంచ్ గడ్డం గోపి, గౌస్, రాజు, దాసరి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు. మార్టూరు కూరగాయల మార్కెట్ వర్తక సంఘం యూనియన్ నాయకులు ఎస్ఎంబీ బుడే, చెరుకూరి సుబ్బారావు, పావులూరి వెంకట కృష్ణారావు, రామారావు, ధూళిపాళ వేణులు ఉన్నారు.

ఇంకొల్లు నాయకులు..

నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్‌గా నియమితులైన ఆమంచి కృష్ణమోహన్‌కు ఇంకొల్లు మండల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు, ఎంపీటీసీ రావి పేరయ్య చౌదరి, వైస్ ఎంపీపీ తూమాటి చలమయ్య, ఇడుపులపాడు సర్పంచ్ బండారు జఖరయ్య, ఎంపీటీసీ గుంజి బాబు, మాజీ ఎంపీటీసీ అట్లూరి ప్రభుదాసులు ఉన్నారు. పావులూరు నాయకులు సింహాద్రి రామకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

☛ వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్దామని నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కష్ణమోహన్ అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే ఆమంచి కష్ణమోహన్‌ను యద్దనపూడికి చెందిన అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొడవలి అప్పయ్యచౌదరి, జెడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ, ఎంపీపీ వులగం రజనీ, పార్టీ సీనియర్ నాయకులు ముప్పల రాంబాబు, ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, ఎంపీడీఓ కష్ణకుమారి, తహసీల్దారు వెంకటరెడ్డి, ఎస్సై రత్నకుమారి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సన్నెబోయిన వెంకటప్పయ్య, మేకా సుధాకర్, తూబాటి సుమలత, పల్లెపోగు అన్నమ్మ, తనుబొద్ది వీరారెడ్డి, మున్నంగి బసివిరెడ్డి, పల్లెపోగు అన్నమ్మ పాల్గొన్నారు.

☛ నియోజకవర్గ సమన్వయకర్తగా ఎంపికయిన చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను కారంచేడు మండల ప్రజాప్రతిధులు, అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. ఎంపీడీఓ రమేష్ బాబు, పీఆర్ ఏఈ రామచంద్రుడు, ఏఓ కే శివనాగ ప్రసాదు, ఐకేపీ ఏపీఎం మధుసూదనరావులు ఉన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్ అహ్మద్, మండల కన్వీనర్ దండా చౌదరిబాబు, సర్పంచ్ మాదాసు కుమారి, కారుమూడి సుబ్బారెడ్డి, గర్నెపూడి సుధారాణి, ప్రసాదు, యర్రం లక్ష్మారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్రపాటి అనీల్, చిరంజీవి, శ్రీకాంత్, పాపారావులు ఆమంచికి అభినందలు తెలిపారు.

☛ చినగంజాం మండలానికి చెందిన అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఆమంచిని కలిసి అభినందనలు తెలిపారు. ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, మున్నం వారిపాలెం పార్టీ కన్వీనర్ నల్లమోపు జయసింహారెడ్డి, ఆసోది గోపాల్ రెడ్డి, కొత్తపాలెం పంచాయతీ రామచంద్రనగర్‌కు చెందిన విక్రం, వాటుపల్లి సుబ్బారావు, చినగంజాంకు చెందిన ఆట్ల మునలారెడ్డి, రాజుబంగారుపాలెం, కొత్తపాలెం నాయకులు ఉన్నారు.

మనసున్న మారాజు జగనన్న

● రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య



నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న కృష్ణ చైతన్య

బల్లికురవ: మనసున్న మారాజు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన మాటకు పింఛన్ పెంచి ఇస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద 20 సచివాలయాల్లో నూతన సంవత్సర కానుకగా మంజూరైన 239 కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి యు. వెంకటరావు, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, ఈవో ఆర్డీ జీ. సీతామహాలక్ష్మి, పీఆర్ ఏఈ జీ. హనుమంతరావు, మండల కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌ల, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతి పరిస్థితి విషమం

మార్టూరు: ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో యువకుడికి స్వల్పగాయాలు కాగా యువతి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున మార్టూరులో చోటు చేసుకుంది. హైవే పెట్రోలింగ్ సిబ్బంది తెలిపిన వివరాల మేరకు.. స్నేహితులైన చిత్తూరు జిల్లా పుత్తూరుకు చెందిన దిలీప్ కుమార్‌రెడ్డి, అదే జిల్లా నగరికి చెందిన ద్రాక్షాయణి బుధవారం విజయవాడలో ఓ పరీక్షకు హాజరై ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వెళుతున్నారు. స్థానిక హీరో షోరూం సమీపంలో వీరి బైక్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ప్రమాద తీవ్రతకు బైకుపై నుంచి పడిన ద్రాక్షాయణి ఎడమ చేయి మణికట్టు విరిగి తీవ్రగాయాలపాలైంది. హెల్మెట్ ఉండటంతో దిలీప్‌కుమార్ రెడ్డి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది క్షతగాత్రులు ఇరువురిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

భక్తి భజన యజ్ఞంతో ఆధ్యాత్మికత

చినగంజాం: ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలను పెంచి శాంతి, సామరస్యంతో జీవనాన్ని కొనసాగించాలనే తలంపుతో భక్తి భజన యజ్ఞం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కాయల రమణారెడ్డి, గుంజి తిరుపతిరావులు తెలిపారు. ఇందులో భాగంగా 108 దేవాలయాల్లో హిందూ ధర్మ ప్రచార భక్తి యజ్ఞంను నిర్వహిస్తూ చినగంజాం మండలంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాలలోని దేవాలయాలలో భక్తి గీతాలను ఉచితంగా ఆలపిస్తూ తమ యజ్ఞాన్ని కొనసాగిస్తున్నట్లు వారు తెలిపారు. వాసవీ కన్యకా పరమేశ్వరి మందిరంలో భక్తి గీతాలు, సినీ గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో కొణసం సుబ్బారెడ్డి, ఆర్గనైజర్, డోలక్ వాయిద్య నిపుణుడు గుంజి తిరుపతిరావు, కీ బోర్డు నిపుణుడు గుంజి సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మక శక్తిని వెలికితీయాలి

యద్దనపూడి: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పర్చూరు ఉపవిద్యాశాఖాధికారి అత్తోటి కిరణ్‌కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండలంలోని పూనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఎస్ఏ-2 పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం కుక్ ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ఇంటింటికీ సంక్షేమ పథకాలు



వృద్ధురాలితో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

బల్లికురవ: రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందిస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డిదే అని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యాక్రమంలో భాగంగా మూడో రోజు కొమ్మినేనివారిపాలెం గ్రామంలోని ముస్లిం మైనార్టీ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ చింతల అంజలీ శ్రీనివాస్, సర్పంచ్ యర్రా శాంతమ్మ , సొసైటీ అధ్యక్షుడు దర్శి రామకృష్ణారావు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ వెలుగులు


● నియోజకవర్గ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్



లబ్ధిదారులకు కరపత్రం అందిస్తున్న వెంకటేష్

చీరాల: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు విరబూస్తున్నాయని వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. గురువారం చీరాల పట్టణంలోని 13, 14 వార్డులోని థామస్‌పేట, హైయర్‌పేట సచివాలయ పరిధిలో గడప గడపకు కార్యక్రమాన్ని చేపట్టారు. వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథఖాలు అందేలా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.అర్హత ఉండి సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోయినా వలంటీర్ల సాయంతో సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ జైసన్‌బాబు, మున్సిపల్ కమిషనర్ ఐసయ్య, థామస్‌పేట నాయకులు కట్టా చంద్ర, కొణిదల బుజ్జి, దేవరపల్లి మేరి, ఎర్రిచర్ల తిమోతి, దేవరపల్లి దావీదు, సలగల అమృతరావు, వాసిమళ్ల వాసు, శ్రీను, కిషోర్, సయ్యద్ అమీర్, షేక్ అల్లాబక్షు, షేక్ మహిమూద్, షేక్ మస్తాన్‌వలి, పీఏసీఎస్ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు చుక్కా నాగలక్ష్మి, గోలి స్వాతి, మల్లెల లలిత, మించాల సాంబశివరావు, చీమకుర్తి బాలకృష్ణ, కె.యానాదిరావు, గొట్టిపాటి ఎబినేజర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాలకు వెళ్లి పింఛన్ పంపిణీ



పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీర్ సునీత

బల్లికురవ: నూతన సంవత్సర కానుకగా కొత్త పింఛన్ మంజూరైంది. పింఛన్ పొందేలోపు గుండె ఆపరేషన్ చేయించుకోవాల్సి రావటంతో వైద్యశాలలో ఉన్న పేషెంట్‌కు గురువారం వెల్ఫేర్ అసిస్టెంట్ పింఛన్ నగదు అందజేశారు. చెన్నుపల్లి గ్రామానికి చెందిన దేవరకొండ రాంబాబు, నరసరావుపేట దత్తసాయి హాస్పిటల్‌లో గుండెకు సర్జరీ చేయించుకున్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ వజ్రయ్య స్థానిక నేతలు దివ్వె రామాంజనేయులు, జాన్ బాషా, ఇస్మాయిల్, రోగిని పరామర్శించి పింఛన్ అందజేశారు.

వైద్యశాలకు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేత

అద్దంకి రూరల్: అద్దంకి పట్టణంలోని ఎల్ఈఎఫ్ నగర్‌లో నివాసం ఉంటున్న కొమ్ము సులోచన అనారోగ్యంతో ఒంగోలు నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతోంది. సచివాలయ సెక్రటరీ రవి, అడ్మిన్ సెక్రటరీ మోజెస్ ఆధ్వర్యంలో నాలుగో వార్డ్ వలంటీర్ సునీత గురువారం ఒంగోలులోని వైద్యశాలకు వెళ్లి పింఛన్ అందజేశారు.

నాటు కోళ్ల యూనిట్ల పంపిణీ



కోళ్ల యూనిట్లను పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో గురువారం అధికారులు, ప్రజా ప్రతినిధులు నాటు కోళ్ల యూనిట్లు పంపిణీ చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో లైవ్ స్టాక్ పథకం ద్వారా రూ 4800లు విలువైన 12 కోళ్లతో కూడిన యూనిట్‌ను 100 మంది లబ్ధిదారులకు 100 యూనిట్లను ఎంపీపీ భూక్యా శాంతిబాయి, సర్పంచ్ భూక్యా సునీతా బాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ అంబేడ్కర్, ఏపీఎం రాజారత్నం, సీసీలు సాల్మన్, శ్రీనివాసరావు, కోటమ్మ, వీఓఏలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

కల్పలతారెడ్డి ఎంపికపై హర్షం

పర్చూరు: వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కల్పలతారెడ్డిని ఎంపిక చేయడంపై వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు బొజ్జా సురేష్, దండమూడి శాంతారావు గురువారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీ కల్పలతారెడ్డిపై నమ్మకంతో ఎంపిక చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

మందిరంలో హుండీ చోరీ

చీరాల అర్బన్: పట్టణంలోని ఓమందిరంలో హుండీ చోరీకి గురైంది. వివరాల్లోకి వెళితే.. పేరాల వడ్డె వారి వీధిలోని విజయగణపతి మందిరాన్ని గురువారం ఉదయం పూజారి వచ్చి చూసేసరికి మందిరం తలుపులు తెరచి ఉన్నాయి. లోపల పరిశీలించగా హుండీ కనిపించలేదు. హుండీ చోరీకి గురైందని తెలుసుకుని విషయాన్ని మందిర కమిటీ వారికి తెలిపాడు. ఈ మేరకు కమిటీ సభ్యులు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన హుండీలో సుమారు రూ.10 వేల వరకు నగదు ఉండవచ్చని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

పర్చూరు: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో 30 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. పర్చూరు బస్టాండ్, రోడ్డుకు ఇరువైపుల రాత్రిపూట నిద్రించే నిరుపేదలు 30 మందికి దుప్పట్లను బుధవారం రాత్రి పంపిణీ చేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు గురువారం తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి కోశాధికారి కాసా అశోక్‌కుమార్, రోటరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రానైట్ లారీలు స్వాధీనం

బల్లికురవ: పర్మిట్ లేకుండా బల్లికురవ సమీపంలోని ఈర్లకొండ నుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు గ్రానైట్ లారీలను మైన్స్ ఏజీ సురేష్‌కుమార్ రెడ్డి గురువారం అదుపులోకి తీసుకున్నారు. మార్టూరు వైపు వెళుతుండగా బల్లికురవ సమీపంలో అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. పర్మిట్ లేకుండా గ్రానైట్ మీటరు ముడిరాళ్లు, స్లాబులు తరలించటం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఎవరైనా అలా తరలిస్తే తమకు సమాచారం అందించాలన్నారు.